
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, మార్చి 06, 2025 | సంపుటి-1 సంచిక-85 పేజీలు - 08
The Largest Readers Local Digital Daily



# చంద్రబాబు కుట్రలకు బీజేపీ వత్తాసు

- సమన్యాయ సిద్ధాంతం నిజమైతే ప్రాజెక్టులను అడ్డుకోవద్దు
- కేంద్రానికి లేఖ రాసి నిజాయితీ నిరూపించుకోవాలి
- తెలంగాణకు పట్టిన శని రేవంత్‌రెడ్డి
- ఢిల్లీ అంటే భయం.. బాబు అంటే గురుభక్తి
- లేఖ రాసి అడ్డుకుంది చంద్రబాబు కాదా ?
- మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం

4



- సేవాతత్పరుడికి పట్టంగట్టిన ఓటర్లు
- ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- 4,996 ఓట్ల మెజార్టీ సొంతం
- రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపు కైవసం
- ఉమ్మడి మెదక్ జిల్లాకు దక్కిన గౌరవం

ముందే స్పష్టం చేసిన సిరి దినపత్రిక




# కమలం వైపే పట్టభద్రులు!

బీజేపీవైపే → తెలంగాణ ప్రజలు

కేంద్ర మంత్రి బండి సంజయ్

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని కమలం పార్టీ కైవసం చేసుకుంది. ప్రత్యర్థి పార్టీ కుట్రలు, కుతంత్రాలకు తలొగ్గకుండా పట్టభద్రులు బీజేపీని గెలిపించారు. 13 కొత్త జిల్లాలు, 217 మండలాలు, 6 పార్లమెంట్ స్థానాలు, 42 అసెంబ్లీ స్థానాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో కమలం పార్టీ విజయకేతనం ఎగురవేసింది. ఈ స్థానం నుండి బీజేపీ బలపర్చిన అభ్యర్థిగా బరిలోకి దిగిన చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించారు. పట్టభద్రుల స్థానానికి ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హోరాహోరీగా పోరాడినప్పటికీ చివరికి బీజేపీకే పట్టం కట్టారు. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి నరేందర్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 4,996 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి గెలుపు అందుకున్నారు. ఎంతో ఉత్కంఠంగా సాగిన పోరులో చివరికి బీజేపీకే పట్టభద్రులు విజయబావుటా ఎగురవేశారు. ఈ విషయంలో సిరి దినపత్రిక ముందే అంజిరెడ్డి గెలుపుపై స్పష్టతనిచ్చింది. మూడు రోజుల పాటు సాగిన లెక్కింపు ప్రక్రియలో చివరకు బీజేపీ అభ్యర్థిని విజయం వరించింది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3లో



## 29 రోజులైనా సమాధానం ఇవ్వరా

- డంపింగ్ యార్డ్ వల్ల ప్రాంత ప్రజలకు నష్టాలు లేవని బహిరంగ చర్చకు రామ్కీ సంస్థ సిద్ధమా?
- ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కె. రాజయ్య

2

## తాగునీటి సమస్య ఉండొద్దు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- విద్యుత్ లైన్ అంతరాయం కలగకుండా చూడాలి
- ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయాలి
- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

5

## అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు చాన్స్



- ఈనెల 31 వరకు 25 శాతం రాయితీ
- మున్సిపాలిటీలలో 100 శాతం పన్నులు వసూలు చేయాలి
- కమిషనర్లు బిల్ కలెక్టర్లతో ప్రతిరోజు రివ్యూ చేయాలి
- ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100 శాతం వసూలు కావాలి
- హెచ్ఎండిఏ పరిధిలోని చెరువులు కుంటలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి
- పనిచేయని సిబ్బంది పై చర్యలు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

2

# అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు చాన్స్

- ఈనెల 31 వరకు 25 శాతం రాయితీ
- పనిచేయని సిబ్బంది పై చర్యలు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, మార్చి 5 సిరి న్యూస్**

అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హెచ్ఎండిఏ పరిధి, జిల్లా లోని మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణలో అనుమానాలు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్క్ లో సంప్రదించాలని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. గత సెప్టెంబర్ 20 24 లో ప్రభుత్వం జారితే చేసిన మార్గదర్శకాలు ప్రకారం కొన్నిదరఖాస్తులు క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు . ఎల్ఆర్ఎస్ ప్లాస్ట్ రిజిస్ట్రేషన్ సమయంలో కుసుమ చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు.

ఎల్లారాస్ దరఖాస్తు ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ, చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములు 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రాపర్టీ టాక్స్ వసూలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా లో ని 12 మున్సిపాలిటీల అధికారులు బిల్లు కలెక్టర్లతో ప్రతిరోజు రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100% వసూలు చేయాలన్నారు బిల్ కలెక్టర్ లు రోజువారి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పూర్తి చేయని మున్సిపల్ సిబ్బందికి మెమోలు తప్పవని హెచ్చరించారు. పన్నుల వసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 4 మున్సిపాలిటీలలో జిపి ల నుండి అసెస్మెంట్ కు సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలన్నారు . హెచ్ఎండిఏ పరిధి చెరువులు, కుంటల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియకు సంబంధించి ప్రైమరీ, తుది జాబితాను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ ,నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు యూ, సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారులు , తహసీల్దార్లు , మునిసిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# 29 రోజులైనా సమాధానం ఇవ్వరా

- డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ ప్రజల సంతకాల సేకరణ ప్రారంభం
- డంపింగ్ యార్డ్ వల్ల ప్రాంత ప్రజలకు నష్టాలు లేవని బహిరంగ చర్చకు రామ్కీ సంస్థ సిద్ధమా?
- ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కె. రాజయ్య










**గుమ్మడిదల, సిరి న్యూస్ రూరల్ :** గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలో ప్యారా నగర్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న టువంటి డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలంటూ నల్లవల్లి కొత్తపల్లి గ్రామాల ప్రజల తో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కె రాజయ్య హాజరై రైతులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలకు ఎలాంటి నష్టం వాటిల్లదని రాష్ట్ర ప్రభుత్వం గానీ రామ్కీ సంస్థ గాని బహిరంగ చర్చకు సిద్ధమై రావాలని సవాలు విసిరారు ప్రాంత ప్రజలకు ఏటువంటి నష్టం లేకపోతే ప్రభుత్వం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఒప్పించి మెప్పించే ప్రయత్నం ఎందుకు చేయడం లేదని హెచ్చరించారు రామ్ కి సంస్థ చెబుతున్నయని పచ్చి అబద్ధాలని గతంలో జవహర్ నగర్ ప్రాంతంలో కూడా ఇలాంటివి ఎన్నో తప్పుడు అబద్ధాలు చెప్పి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినప్పటికీ సుమారు 20 కిలోమీటర్ల మేరకు నష్టం వాటిల్లుతుందని ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిపిఎం పార్టీ బృందం ప్రత్యేకంగా ప్రాంతానికి వెళ్లి పరిశీలించిందని అన్నారు సుమారు 380 ఎకరాలలో జోహార్ నగర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు, వాతావరణ కాలుష్యం అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు మురుగువాసనలతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎన్నో వ్యాధుల బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే ప్యారానగర్ ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం పచ్చని పల్లె వాతావరణం కలుషితం చేయడానికి ప్రాంత ప్రజలు రైతులు వాస్తవాలు తెలుసుకొని డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు నిరసిస్తూ బుధవారం నాటికి 29వ రోజులుగా నిరవధిక సమ్మెలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దిగి రావడం లేదని హెచ్చరించారు సామరస్యంగా శాంతియుతంగా చేస్తున్నటువంటి నిరవధిక సమ్మెలకు దిగి రాకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాల్లోపు ప్రభుత్వ అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటను రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని హెచ్చరించారు లేని పక్షాన అసెంబ్లీ ముట్టడికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు గతంలో ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యలు పరిష్కరించుకున్నమన్నారు నేడు మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసుకున్న మండల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాట్మెంట్ కోరనున్నామని వారు నిరాకరిస్తే అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వనున్నామన్నారు కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు నర్సింలు, నాగేశ్వరరావు, రాజయ్య, మల్లేష్ గౌడ్, రామకృష్ణ, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# కమలం వైపే పట్టభద్రులు!



(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని కమలం పార్టీ కైవసం చేసుకుంది. ప్రత్యర్థి పార్టీ కుట్రలు, కుతంత్రాలకు తలొగ్గకుండా పట్టభద్రులు బీజేపీని గెలిపించారు. 13 కొత్త జిల్లాలు, 217 మండలాలు, 6 పార్లమెంట్ స్థానాలు, 42 అసెంబ్లీ స్థానాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో కమలం పార్టీ విజయకేతనం ఎగురవేసింది. ఈ స్థానం నుండి బీజేపీ బలపర్చిన అభ్యర్థిగా బరిలోకి దిగిన చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించారు. పట్టభద్రుల స్థానానికి ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హోరాహోరీగా పోరాడినప్పటికీ చివరికి బీజేపీకే పట్టం కట్టారు. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి నరేందర్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 4,996 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి గెలుపు అందుకున్నారు. ఎంతో ఉత్కంఠంగా సాగిన పోరులో చివరికి బీజేపీకే పట్టభద్రులు విజయబావుటా ఎగురవేశారు. ఈ విషయంలో సిరి దినపత్రిక ముందే అంజిరెడ్డి గెలుపుపై స్పష్టతనిచ్చింది. మూడు రోజుల పాటు సాగిన లెక్కింపు ప్రక్రియలో చివరకు బీజేపీ అభ్యర్థిని విజయం వరించింది. 53 మంది అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత 97,880 ఓట్లు రావడంతో 5వేల ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించినట్లు అంజిరెడ్డి తెలిపారు. ఇలావుండగా రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ఉత్కంఠంగా సాగింది. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం రాకపోవడంతో రిటర్నింగ్ అధికారి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఎలిమినేషన్ ద్వారా 53 మందిని ఎలిమినేట్ చేయడం జరిగింది. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మొత్తంగా 75,675 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 70,565 ఓట్లు పోలయ్యాయి. తొలి ప్రాధాన్యత ఓట్లలో బీజేపీ అభ్యర్థికి 5,110 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 60,419 ఓట్లు పోలయ్యాయి.

- సేవాతత్పరుడికి పట్టంగట్టిన ఓటర్లు
- ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- **4,996** ఓట్ల మెజార్టీ సొంతం
- రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపు కైవసం
- ఉమ్మడి మెదక్ జిల్లాకు దక్కిన గౌరవం
- ముందే స్పష్టం చేసిన సిరి దినపత్రిక

## బీజేపీవైపే తెలంగాణ ప్రజలు

### కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందులో భాగంగానే ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టంగట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పట్టభద్రల స్థానానికి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందినందున విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్క్రమ◌ానికి హాజరైన కేంద్ర మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, అందులకు సూచనగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను కైవసం చేసుకున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేతులు కలిపి బీజేపీని ఓడించాలని చూసినా పట్టభద్రులు ఆ కుట్రలను భగ్నం చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ పాలన ఏర్పడడం ఖాయమని, అందుకు ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమన్నారు. కేవలం బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.





సిరి

## బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిపై కుట్రలు!

- అసత్య ప్రచారంతో అభాసుపాలు
- ప్రత్యర్థుల దిగజారుడుతనానికి నిదర్శనం
- గెలుపుపై బీజేపీ నమ్మకం
- జీర్ణించుకోలేకనే కుట్రలు
- తిప్పికొడుతున్న పట్టభద్రులు
- రోజురోజుకు అంజిరెడ్డికి పెరుగుతు...
- ఓటు బ్యాంకును పెంచు...

పెరుగుతున్న మద్దతు...

ప్రత్యర్థుల దిగజారుడుతనం....

బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న అంజిరెడ్డిపై ప్రత్యర్థి పార్టీలో తప్పుడు ప్రచారం నిర్వహించాయి. ఎలాగైనా అంజిరెడ్డిని అభాసుపాలు చేయాలనే ఉద్దేశ్యంతో రూ. 30 కోట్లకు టికెట్ కొనుగోలు చేసినట్లుగా తప్పుడు

### కదిలించిన సిరి కథనం

కథనాలను ప్రచురించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇదే సమయంలో సిరి దినపత్రిక వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రత్యర్థుల కుట్రను బట్టబయలు చేయడంతో పట్టభద్రుల ఆలోచనా ధోరణిలో మార్పు తీసుకురాగలిగింది.








# చంద్రబాబు కుట్రలకు బీజేపీ వత్తాసు

- సమన్యాయ సిద్ధాంతం నిజమైతే ప్రాజెక్టులను అడ్డుకోవద్దు
- కేంద్రానికి లేఖ రాసి నిజాయితీ నిరూపించుకోవాలి
- తెలంగాణకు పట్టిన శని రేవంత్‌రెడ్డి
- ఢిల్లీ అంటే భయం.. బాబు అంటే గురుభక్తి
- లేఖ రాసి అడ్డుకుంది చంద్రబాబు కాదా ?
- మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం

**సిద్దిపేట, మార్చి 5(సిరిన్యూస్)** చంద్రబాబు నాయుడిది సమన్యాయ సిద్ధాంతం నిజమే అయితే తెలంగాణ ప్రాజెక్టుల నిర్మాణాలపై అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు డిమాండ్ చేశారు. సీతారామ సాగర్, కాళేశ్వరం 3, అంబేద్కర్ వార్ధా, సమ్మక్క ప్రాజెక్టుల నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేదని చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి, సిడబ్ల్యూ సి కి లేఖ రాయాలని సూచించారు. తెలంగాణ పై చంద్రబాబు నాయుడు చేసిన రెండు కళ్ళ సిద్ధాంతం పై హరిశ్ రావు మండిపడ్డారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సమన్యాయం, రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలే అన్నారు. నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నడు, నేడు నీటిని అక్రమంగా తరలించే యత్నం చేస్తున్నాడని అన్నారు. 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో విఫలం అయ్యారని విమర్శించారు. కేంద్రంలో పలుకుబడి అడ్డం పెట్టుకొని చంద్రబాబు చేసే కుట్రలకు బిజేపీ వత్తాసు పలుకుతుందన్నారు.

### తెలంగాణకు పట్టిన శని రేవంత్ రెడ్డి

తెలంగాణత రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి శనిలా దాపురించారని హరీష్‌రావు దుయ్యబట్టారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించలేదని, సముద్రంలో కలిసే నీటిని తీసుకువెళ్తున్నాని, తెలంగాణ ఏపీ రెండు కళ్ల లాంటివని, రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని కోరుకుంటున్నానని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బిజేపీ పక్షపాత దోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదని, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదని.. ఢిల్లీని చూస్తే రేవంత్ కు భయం, బాబు పట్ల గురుభక్తి ఉన్నాయన్నారు. దీంతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు.

### రోజుకు రెండు టీఎంసీలు తరలింపు

తెలంగాణకు సాగు నీరు, తాగు నీరు లేకుండా చేస్తున్నారని, హైద్రాబాద్ తాగు నీరు, ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని హరీష్‌రావు వాపోయారు. మీరు దత్తత తీసుకున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్, బీమా కింద కూడా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. సమన్యాయం మాటల్లో ఉంది, చేతల్లో ఆంధ్రకు మాత్రమే ఉంది. తెలంగాణ విషయంలో మీది పక్షపాత దోరణితో కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసింది మీరు కాదాని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టి తెలంగాణ నోరు కొట్టారు.అత్యధిక ప్రాంతం తెలంగాణలో పారితే, ఎక్కువ వాటా లేకుండా అన్యాయం చేశారన్నారు. అందుకే తెలంగాణ ఉద్యమం పుట్టిందన్నారు.

### లేఖలతో అడ్డుకున్నది మీరు కాదా ?

కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నామని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారని, శాంపిల్ గా కొన్ని విడుదల చేస్తున్నామని హరీష్‌రావు తెలిపారు. ఇంకా పదుల సంఖ్యలో చంద్రబాబు, ఆయన ప్రభుత్వం రాసిన లేఖలు ఉన్నాయని, మీరేమో ఎలాంటి అనుమతులు లేకుండా బనకచర్ల ద్వారా నీళ్లు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తారని, కానీ తెలంగాణలో రాష్ట్ర విభజన కంటే ముందే ప్రారంభమైన పాత ప్రాజెక్టులైన పాలమూరు, డిండి, కాళేశ్వరం ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.

### రెండు కళ్ళ సిద్దాంతంలో ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ లేదా ?

వైజాగ్ ఉక్కు ఫ్యాక్టరిని ప్రైవేటీకరణ చేయకుండ ఆపారని, కేసీఆర్ విశాఖ ఉక్కుకు మద్దతు తెలిపారని హరీష్‌రావు గుర్తు చేశారు. చంద్రబాబు సమన్యాయం నిజమే అయితే ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తుక్కు కింద అమ్ముతున్నారని, ఈ విషయంలో కేంద్రానికి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో సీఎం రేవంత్ సెమెంట్ ఫ్యాక్టరిని తుక్కు కింద అమ్మితే చోద్యం చూస్తున్నాడని, అందుకే తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ గొంతు విప్పాల్సి వస్తుందన్నారు. ప్రజలను చైతన్యం చేస్తామని, బిజేపీ, చంద్రబాబు కుట్రలను తిప్పిగొడతామని హరీష్‌రావు హెచ్చరించారు.



# పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట 05 మార్చి (సిరి న్యూస్)** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పరిశీలించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు, సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు అవసరమో తెలుసుకొని విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా మరియు సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే అంద దివ్యాంగులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.



# తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ఎండలు తీవ్రమవుతున్నాయి విద్యుత్ లైన్ అంతరాయం లేకుండా మరమ్మత్తులు చేయిస్తున్నాం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మార్చి 5 (సిరి న్యూస్):**

వేసవికాలం ముగిసే వరకు ప్రతి నెల మూడు సార్లు వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలి. అవసరమైన చోట్ల అదనపు పైప్లైన్లు, ట్యాంకులను సమకూర్చుకోవాలి. తాగునీటి సమస్యపై ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని ఈఎన్సీని కోరనన్నారు. ఈమేరకు అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా ఉండడం కోసం డెడికేటెడ్ విద్యుత్ లైన్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం కోసం పనులు చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే బోరంచ వద్ద విద్యుత్ మోటార్లకు మరమ్మత్తులు చేయించామని, అంతే కాకుండా గూడురు వద్ద కొత్త మోటార్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోరం చ, పథకం ద్వారా నీటి సరఫరా మెరుగు పడిందని, ప్రత్యేకంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాలకు నీటిని సరఫరా చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్‌సెట్ కాంగ్రెస్‌సీనియర్ నాయకులుఅడ్వకేట్ సంఘన్న పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**మెదక్ టౌన్ మార్చి 6 (సిరి న్యూస్)**



మెదక్ పట్టణం లో గల ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో గల ఎరువులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఈ సీజన్ కు సరిపడా ఎరువులు అన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రత్యేక పూజలు చేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, మార్చి 5 ( సిరి న్యూస్ )**



గంగపుత్ర సంగం సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో బుధవారం చెరువు కట్ట పై కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, ప్రదీప్, గంగపుత్ర సంగం అధ్యక్షులు కూన సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కిషన్, మత్స్య సహకార సంఘంఅధ్యక్షులు నగేష్‌కార్యదర్శి, చిదంబర్ సాయి, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చండూర్ ఎత్తిపోతలకు మరమ్మత్తులు చేయండి

**చిలిపిచెడ్ ఫిబ్రవరి 5 సిరి న్యూస్**



చిలిపి చెడ్ మండలం చండూరు గ్రామంలో ఉన్న ఎత్తిపోతల పథకం ద్వారా వందల ఎకరాలకు నీరు అందించాలని ఉద్దేశంతో అప్పుడు ఎమ్మెల్యే సునీతా రెడ్డి హయాంలో ఈ ఎత్తిపోతల నిర్మాణం జరిగింది. ఈ ఎత్తిపోతల ద్వారా చెరువులు కుంటలు నింపడం తో వాటి కింద భూములు ఉన్న చిన్న, సన్నకారు రైతులు పంటలు పండించుకునేవారు. ఇలా రెండు, మూడు సంవత్సరాలు బాగానే ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరా జరిగింది. తర్వాత మోటారు మరమ్మత్తులు రావడం, నిర్వహణ భారం అధికం కావడంతో మరమ్మతులు చేయించ లేకపోయారు. ఎత్తిపోతల నడవకపోవడంతో దాని చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. మరమ్మత్తులు చేయించాలని రైతులు సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు వినతి పత్రం అందించినా ఫలితం లేకపోయింది. చండూరు గ్రామ రైతులు దాసరి శేషాద్రి, నర్సింలు విష్ణు, గుజిరి తాండ మాజీ సర్పంచ్ రాకేష్, రైతులు సోమవారం ఎమ్మెల్యే సునీతా రెడ్డిని కలిసి చండూరు ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు చేయించాలని వినతి పత్రం అందజేశారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణఖేడ్ మార్చి 5 సిరి న్యూస్:**



ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నూతన క్యాలెండర్‌ను నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొరారి నర్సింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ బాధితుల పక్షాన నిలబడి న్యాయం కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ టీం బాగా పనిచేయడం మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి.ఓం ప్రకాష్, మెదక్ జిల్లా బాధ్యులు సంతోష్ రావు పాటిల్, బిసి సంఘం అందోల్ డివిజన్ అధ్యక్షులు రాజశేఖర్, డిఎస్పి రైటర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి

**కౌడిపల్లి, మార్చి 6 (సిరి న్యూస్ )**



చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శేరితండా పంచాయతీ పరిధి వసురాం తండాలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన లంబాడి శ్రీనివాస్ వివాహమై ముగ్గురు కుమారులు ఉన్నారు. గత కొద్దికాలంగా ఎలాంటి పని చేయకుండా మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో మంగళవారం రాత్రి శ్రీనివాస్ భార్య అనిత మధ్య వాగ్వివాదం నడిచింది. దీంతో మద్యం మత్తులో ఉన్న శ్రీనివాస్ ఇంట్లో నుండి వెళ్లిపోయి కన్నారం గ్రామ శివారులో గల చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

# వసతి గృహాలను సందర్శించిన ప్రత్యేక అధికారి రాధాకృష్ణ

**కొల్చారం మార్చి 6 సిరి న్యూస్:**



మండల కేంద్రమైన కొల్చారంలోని. జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ టిజి డబుల్ ఆర్ఎస్ రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, బీసీ హాస్టల్ఎ, స్సీ హాస్టల్ బుధవారం నాడు సందర్శించి పాఠశాలలో వసతులను పరిశీలించడం జరిగింది. పిల్లలతో మాట్లాడడం జరిగింది. మండల విద్యాధికారి సత్యనారాయణ రావు సిఆర్పి సాయికుమార్ ఉన్నారు.

# రెండు వేలకు పైగా కోళ్లు మృతి

**లబోదిబోమంటున్న ఫారం యజమానురాలు**

**కౌడిపల్లి , మార్చి 6 ( సిరి న్యూస్)**



అంతు చిక్కని వ్యాధితో రెండు వేలకుపైగా ఫారం కోళ్లు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొప్పుల యాదమ్మ నారాయణ కోళ్ల ఫారంలో రెండు రోజుల వ్యవధిలో 2000 పైగా కోళ్లు మృతి చెందాయి. దీంతో తీవ్రంగా నష్టపోయామని చేసిన కష్టం బూడిద పాలైందని యాదమ్మ వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా మోడల్ స్కూళ్లు ఉండాలి

## బోధనతోపాటు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలి విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రవేశాలు వుండాలి: కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, మార్చి 5 ( సిరి న్యూస్ )**

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మోడల్ స్కూల్ లలో విద్యార్థుల ప్రవేశాలను ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్స్ , విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు . కలెక్టరేట్ మినీసమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులు , ఇంజినీరింగ్ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . మోడల్ స్కూల్‌లో విద్యార్థుల ప్రవేశా లను గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు, భవిష్యత్ ప్రణాళికలు, మోడల్ స్కూల్స్ అభివృద్ధి, నిర్మాణ పనులు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తీసుకోవలసిన చర్యలు వంటి అంశాలపై చర్చించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలపై ఆన్ లైన్ లోప్రవేశాలకు దరఖాస్తు చేసుకొనేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి మోడల్‌స్కూల్ లో విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రవేశాలు వుండాలని అన్నారు . కార్పోరేట్ పాఠశాలలకు దీటుకా తెలంగాణా మోడల్ స్కూల్స్ లలో విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు %-% హాస్టల్, భోజన వసతులు,తరగతి గదుల మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు.ప్రతి పాఠశాలలో ప్రవేశాల గరిష్టలక్ష్యాలను నిర్దేశించి,అవి సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు . పాఠశాలల అభివృద్ధికి ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) నిధులను ఉపయోగించి పాఠశాలల్లో మౌలిక వసతులమెరుగుదల కోసం ఖర్చు చేయాల్సిన ఆవశ్యకతను జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు . సమగ్ర శిక్ష పథకం కింద అందుతున్న నిధులు, వాటి వినియోగం, పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులు , పాఠశాల వారీగాసివిల్ వర్క్స్ పురోగతిని పరిశీలించి, ఇంకా పెండింగ్‌లో ఉన్నపనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు . మోడల్ స్కూల్ విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, టీఎస్ డబ్ల్యూ ఐ డి సి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# బాల వాటిక ఫ్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం

## ప్రారంభించిన ఎంఈఓ బాలరాజు

**కౌడిపల్లి, మార్చి 6 (సిరి న్యూస్)**



ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎం శ్రీ బాల వాటిక ఫ్రీ ప్రైమరీ స్కూల్‌ని మండల పరిధిలోని భుజరంపేట గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ బాలరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి బాలవాటిక ఫ్రీ ప్రైమరీ స్కూల్ బుజ్జరంపేట గ్రామంలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రీస్కూల్ ద్వారా విద్యార్థుల సమగ్ర ప్రగతి పెంపొందుతుందన్నారు. విద్యార్థులు అవసరమయ్యే మెటీరియల్ మొత్తం అందించబడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు నరేష్,ఉపాధ్యాయులు మహేష్,ప్రసాదరావు, వేణుగోపాల్, మమత, సంధ్య ,లత శ్రీ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ఆపాలని వినతి పత్రం

**మెదక్ టౌన్, మార్చి 6 (సిరి న్యూస్)**



మెదక్ పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ వార్డ్ నెంబర్ 17 నందు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం నిలిపివేయాలని కాలనీవాసులు బుధవారం నాడు అడిషనల్ కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సుమారు 100 కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నామని, ఈ సబ్ స్టేషన్ వలన సుభాష్ నగర్ కాలనీ వాసులకు ప్రమాదం ఉందని, సబ్ స్టేషన్ మరొక స్థలంలోకి మార్చి నిర్మాణం చేపట్టాలని, ఈస్థలంలో స్కూల్ గాని రెసిడెన్షియల్ స్కూల్‌గాని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి పోచయ్య , కే మహిపాల్ , ఆర్ గోపాల్ , జి గణేష్ , ముస్తఫా , ఫెరోస్ పాల్గొన్నారు.

# తునికి నల్ల పోచమ్మ జాతర ఆలయ ఆదాయం రూ.11.72లక్షలు

**కౌడిపల్లి, మార్చి 6 ( సిరి న్యూస్ )**



మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని మడిగలు (షెటర్స్ )బుధవారం ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాటలో ఒకటవ షెటర్‌ను తునికి గ్రామానికి చెందిన చిన్న నర్సా గౌడ్ రూ.3లక్షల 15 వేలకు దక్కించుకున్నాడు. 2 వ షెటర్ రూ.మూడు లక్షల 13 వేలకు గ్రామానికి చెందిన పెద్ద నర్సా గౌడ్ దక్కించుకున్నాడు. మూడవ షెటర్ రూ.3 లక్షల 14 వేలకు తునికి గ్రామానికి చెందిన నవీన్ గౌడ్ దక్కించుకున్నాడు. అలాగే నాలుగవ షటర్ ( డబ్బా) రెండు లక్షల 30 వేల రూపాయలకు తునికి గ్రామానికి చెందిన రాణమ్మ దక్కించుకున్నారు. ఈ ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం నాలుగు షెటర్లకు సగానికి సగం ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్ ,జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, గ్రామ ప్రముఖులు కొందర్ రెడ్డి, సాయిలు, మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,మహేందర్రెడ్డి ప్రవీణ్ గౌడ్, మధు గౌడ్ , నర్సా గౌడ్ గ్రామస్తులు, టెండర్ పాటాదారులు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## బాలసదనం, శిశు గృహ సఖి భరోసా కేంద్రాల తనిఖీ

**సంగారెడ్డి, మార్చి 5 ( సిరి న్యూస్ )**



జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ బాల సదనం,శిశు గృహా, సఖి,భరోసా కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహన ఉండాలన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలన్నారు.

# ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారికి రాయితీ

**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్)**



రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ ప్రవేశపెట్టిన చట్టం ఇంటి స్థలం క్రమబద్ధీకరణ జీవో నెంబర్ 28 ప్రకారం 25% రాయితీ కల్పించనున్నట్లు స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**చేగుంట, మార్చి 5 సిరి న్యూస్ః**

అరుణ శ్రీ మల్టి స్పెషలిస్ట్ వారి సౌజన్యంతో చేగుంట మండల పరిధిలోని కర్నాలపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ యందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంకు 162 మంది పేషెంట్లురాగా వీరికి నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు.



# క్రీడా పోటీలతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది





## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

**సంగారెడ్డి, మార్చి 5 ( సిరి న్యూస్ )**

క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి అన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8 ని పురస్కరించుకొని ముందస్తుగా జిల్లాలోని మహిళా ఉద్యోగులకు కలెక్టర్ ఆదేశాల మేరకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అలీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో వివిధ అంశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. మహిళలతో కలిసి పోటీలో పాల్గొని చెస్, క్యారమ్స్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మ విశ్వాసం పొందడంతో పాటు మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతులు అందజేయున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా ఉద్యోగులకు రన్నింగ్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, క్యారమ్స్, టెన్నికాయిట్, స్లో అండ్ ఫాస్ట్ వాక్, బ్లోయింగ్ బెలూన్స్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ, సెంట్రల్ యూనియన్ కార్యదర్శిలు నిర్మల రాజకుమారి, టిఎన్జీవో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వేల్పూర్ రవి ,అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌస్ ,సెంట్రల్ యూనియన్ ఆఫీస్, జిల్లా టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**చేగుంట, మార్చి 05 సిరి న్యూస్**

నడుస్తున్న రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మాసాయిపేట మండలంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మాసాయిపేట్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి నడుస్తున్న రైలు నుంచి జారి పడి మృతి చెందాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు కామారెడ్డి రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**శివంపేట్ మార్చి 5 (సిరి న్యూస్ )**



శివంపేట మండలం బిజిలిపూర్ గ్రామానికి చెందిన నెల్లూరుసాయి అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది. ఆవిషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకొని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం 5000 రూపాయలు, నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు. అదేవిధంగా మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన రామా గౌడ్, లింగంపల్లి యాదగిరి ఇరువురి కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, సదానంద్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, వాటి కిష్టయ్య సత్యనారాయణ, శివరాజ్ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నర్సింలు, గ్రామ కమిటీ అధ్యక్షులు జైరాజు ఫాజిల్, సీనియర్ నాయకులు పోచయ్య, బాల నరసింహులు, మాజీ సర్పంచ్ గొల్ల కృష్ణ, మాజీ సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మెదక్ రూరల్, మార్చి 5 సిరి న్యూస్**



మండల పరిధిలోని గాజుల గూడెం గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అందరూ వివిధ సబ్జెక్టులను ఐదవ తరగతి విద్యార్థులు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలుగా సురక్ష ఎంఈఓ గా అర్మాన్, డీఈవోగా భానుప్రియ వ్యవహరించారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి సిరి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సాయిలు, వేణుగోపాల్ లు పర్యవేక్షించడం జరిగింది. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజుమ్. మల్లేశం,గంగారం, రామకృష్ణయ్య పాల్గొన్నారు.

## మిలియన్ మార్చ్ డేను జయప్రదం చేయాలి
## టీయూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి

**రామాయంపేట్, మార్చి 5 సిరి (న్యూస్)**




గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయాలని టీయూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని రామాయంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ 2011 మార్చి 10 న సీమాంధ్ర దోపిడీ పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తిన రోజని, తెలంగాణ ప్రజలు తెగించి తెగువతో పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ అకాంక్షలను, ఉద్యమకారుల గోడును మాజీ సీఎం కెసిఆర్ విస్మరించి తెలంగాణను విధ్వంసం చేశాడని మండి పడ్డారు. టీయుజేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలం, రూ. 30,000 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పి రమేష్ గౌడ్, ఉద్యమకారుల జెఎసి ఎర్ర దుర్గంపంబాల శ్రీనివాస్ , జేఏసీ రాష్ట్ర నాయకులు తుల్జ రెడ్డి,లక్ష్మి కాంతమ్మ, పి లక్మీ, అన్వర్ పటేల్,టియూకేవి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద యాదగిరి, డోలక్ యాదగిరి, గంగారాం, పి శ్రీనివాస్, నర్సగల్ల పెద్దస్వామి, చర్చల చంద్రన్న ప్రసాద్, కొమ్ము శంకర్, తాళ్లపల్లి ఎల్లం,కె రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎర్రతట్టు జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష

**వెల్దుర్తి, మార్చి 5, సిరిన్యూస్:**



ఎర్రతట్టు జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష సూచించారు. వెల్దుర్తి మండలం కుకునూరు గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష పర్యటించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇటీవల ఒక విద్యార్థికి ఎర్రతట్టు పాజిటివ్ రావడంతో స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎర్రతట్టు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవాలని సూచించారు. ఎర్రతట్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. వేసవికాలం మొదలైన వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ కనకలక్ష్మి, పీహెచ్చ్ఎన్ కృష్ణవేణి, సెకండ్ ఏఎన్ఎం సునీత, తదితరులు పాల్గొన్నారు





# మార్కండేయుడి శిఖర ప్రతిష్టకు సర్వం సిద్ధం

## వైభవంగా కొనసాగుతున్న ప్రతిష్టా కార్యక్రమాలు

నారాయణఖేడ్ మార్చి 5 (సిరి న్యూస్):
నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన భక్త మార్కండేయ ఆలయ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలు గత నాలుగు రోజులుగా వైభవంగా కొనసాగుతున్నాయి. భక్త మార్కండేయ ఆలయ నిర్వాహకులు, పద్మశాలి కుల బాంధవులు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల్లో నియోజకవర్గంలో నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని  మార్కండేయని ఆశీస్సులు పొందుతున్నారు. ప్రతిరోజు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాల్ని ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. కాగా మార్కండేయుడు శిఖర ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి, కరణ్ గజేంద్ర భారతి మహారాజ్,యతీశ్వరులు, మునులు, సాధుసంతువుల కరకమలములచే వైభవంగా కొనసాగనుంది. ఈ చారిత్రాత్మక అంతిమ ఘట్టం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మార్కండేయుడు ఆశీస్సులు పొంది మహా ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా ఆలయ కమిటీ బాధ్యులు కోరుతున్నారు.

### అంతిమఘట్టంలో పాల్గొని జన్మ ధన్యం చేసుకోండిః బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మ



మార్కండేయుడు ప్రాణప్రతిష్ట కార్యక్రమంలోపాల్గొని భక్తులు తమ జన్మను సార్ధకత చేసుకోవాలి. దైవచింతన ద్వారా మాత్రమే మోక్షాన్ని పొందగలం. అత్యంతశ్రేష్టమైన బ్రహ్మ సూత్ర లింగాన్ని మార్కండేయ ఆలయంలో ప్రతిష్టించబోతున్నాం. గత నాలుగు రోజుల కొనసాగు తున్న కార్యక్రమాలతో నారాయణ ఖేడ్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

### ఆలోచనను ఆచరణలో పెట్టాంః చిప్ప అనంతం



రెండు సంవత్సరాల క్రితం మార్కండేయ సంఘంలో కూర్చు ని మాట్లాడుకున్నప్పుడుభక్త మార్కండేయ ఆలయాన్ని నిర్మిద్దామనే ఆలోచన రాగానే, అందరి సహాయ సహకారాల తో ప్రారంభించిన ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా వేగవంతంగా సాగి త్వరితగతిన పూర్తయ్యాయి. ప్రతిష్టాపన కార్యక్రమాలు ప్రస్తుతం అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాం**
**పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశాం**
**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.**
**ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

**సంగారెడ్డి, మార్చి 5 ( సిరి న్యూస్ )**
జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలలో 34వేల 614 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.పరీక్షలుప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, లను ఏర్పాటు చేయడం, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీటి వసతి కల్పించడంతోపాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరాం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు



**ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి**
**విద్యార్థులకు పూర్తి వసతులు కల్పించాలి**
**జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి, మార్చి 5  (సిరి న్యూస్):**
ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలైన పట్టణంలో బాలుర జూనియర్ కళాశాల, టిజీఆర్ఎస్ సెంటర్లను బుధవారం నాడు  జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలోకొనసాగుతున్నాయని పరీక్షమొదటిరోజు 6,410 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 6,180 మంది విద్యార్థులు హాజరయ్యారని, మిగతా 230 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు పూర్తి వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశితప్రాంతాలకు తరలించాలని,ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ గడియారాలు,మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఇతరఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.